# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 299

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 02, మే 2025




రాహుల్ గాంధీ ఆలోచనతో రాష్ట్రంలో కులగణన చేసి దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి అభినందనలు తెలిపారు. మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే ఆన్‌వీల్స్‌తో ప్రజలకు మరింత చేరువ

3

- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు
- ప్రజా సేవకే పునరంకితం
- నుస్తులాపూర్‌లో ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** ప్రజాజీవితంలో కొనసాగుతున్నంత వరకూ ప్రజలకు సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటించారు. ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజాసేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.



5

హక్కులు కాలరాస్తే బిజెపికి గుణపాఠం

# పెరుమాళ్ చేతిలోనే..

- పురుమల్లపై వేటుకు పెరుగుతున్న ఒత్తిడి
- పొన్నం అనుచరుల గాంధీభవన్ బాట
- దాడిపై ఆరా తీసిన పీసీసీ చీఫ్
- ఏఐసీసీ కార్యదర్శి నివేదికే కీలకం

లోగుట్టు పెరుమాళ్ కెరుక అన్నది నానుడి.. అయితే ఇటీవల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జరిగిన గొడవ వ్యవహారంపై నిజనిజాలను తేల్చడంలో మాత్రం ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ అందించనున్న నివేదిక కీలకం కానున్నది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పరోక్షంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై తీవ్ర ఆరోపణలు గుప్పించడంతో ఆయన అనుచరులు అడ్డుకోవడంతో తీవ్ర తోపులాటకుదారి తీసిన విషయం తెలిసిందే. ఈ విషయమై ఇటు పురుమల్ల శ్రీనివాస్ తనపై పొన్నం అనుచరులు దాడి చేశారంటూ పీసీసీ, ఏఐసీసీకి ఫిర్యాదు చేయగా..తాజాగా పొన్నం అనుచరులు గురువారం పెద్ద ఎత్తున గాంధీభవన్ కు చేరుకొని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పురుమల్లపై వేటు వేయాల్సిందేనంటూ పట్టుబట్టారు. కాగా.. అసలు దాడి ఎవరిపై ఎవరు చేశారంటూ ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ కాంగ్రెస్ నేతల నుంచి సమాచారం రాబట్టే ప్రయత్నం చేశారని తెలుస్తోంది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్ కు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న రాష్ట్ర పార్టీ ఇన్ చార్జి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ దీనిపై ఇచ్చే నివేదిక ఆధారంగానే పీసీసీ చర్యలు ఉంటాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2

## పొన్నం వర్గీయుల ఫిర్యాదు..

సమావేశంలో వివాదం సృష్టించి తిరిగి తనపైనే దాడి జరిగిందంటూ పురుమల్ల పీసీసీ నాయకత్వానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వాస్తవ పరిస్థితులను వివరించేందుకు కరీంనగర్ నేతలు గురువారం రాజధానికి చేరుకున్నారు. పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నేతలు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ నుకలిసి ఫిర్యాదు చేశారు. పురుమల్ల శ్రీనివాస్ కారణంగానే సమావేశం రసాభాసగా మారిందని.. అకారణంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి బహిష్కరించాలంటూ కోరారు. పార్లమెంట్ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావు కూడా పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి బహిష్కరించాలని.. తగిన చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలందరినీ కోరారు. అలాగే కరీంనగర్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, బీసీ సెల్ చైర్మన్ అంజనేయులు గౌడ్, అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తదితరులు కూడా పురుమల్ల శ్రీనివాస్ చర్యలు తీసుకోవాలని పీసీసీ నాయకత్వాన్ని కోరారు. ఈ మేరకు పీసీసీ చీఫ్ ను వరుసబెట్టి కలిసి ఫిర్యాదులు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.







## ఐఏఎస్ అధికారులతో బండి భేటీ



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులతో గురువారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో పలు అంశాలపై చర్చించారు. పాలనా వ్యవహారాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. హన్మకొండ కి చెందిన ఐఏఎస్ అధికారి శాఖమూరి సాయి అక్షిత్ కూడా ఉన్నారు.



## కార్మిక హక్కుల సాధనకు సమరశీల పోరాటం చేయాలి

### సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** చికాగో వీధుల్లో కార్మిక వర్గం చిందించిన నెత్తుటి చారికలు నేటికీ స్ఫూర్తిదాయకమని, పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం వంటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి కార్మికులపై ఉందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఉద్ఘాటించారు. మే డే సందర్భంగా బొమ్మకల్ గ్రామంలో కాల్వ నరసయ్య యాదవ్ చిత్రపటం వద్ద జరిగిన మే డే వేడుకలో అరుణపతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ, అప్పటి దుర్మార్గపు ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కాలని ప్రయత్నించినా, వారి ఐక్య పోరాటం ముందు తలవంచక తప్పలేదని గుర్తు చేశారు. న్యాయమైన వేతనాలు, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, జీతంతో కూడిన సెలవులు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, కార్మిక సంక్షేమ చట్టాలు వంటి ఎన్నో విజయాలు ఆ పోరాటాల ఫలితమేనని ఆయన అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కార్మికుల హక్కులను హరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బొమ్మకల్ సిపిఐ గ్రామ కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, హమాలి నాయకులు మేకల చంద్రయ్య, రాయమల్లు,పాశం మోహన్, గాలిపెల్లి సుధాకర్, మాదరవేణి సంపత్, పెంటమీద ఐలయ్య, పుట్టపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ చేతిలోనే..





- పురుమల్లపై వేటుకు పెరుగుతున్న ఒత్తిడి
- పొన్నం అనుచరుల గాంధీభవన్ బాట
- దాడిపై ఆరా తీసిన పీసీసీ చీఫ్
- ఏఐసీసీ కార్యదర్శి నివేదికే కీలకం

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

లోగుట్టు పెరుమాళ్ కెరుక అన్నది నానుడి.. అయితే ఇటీవల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జరిగిన గొడవ వ్యవహారంపై నిజనిజాలను తేల్చడంలో మాత్రం ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ అందించనున్న నివేదిక కీలకం కానున్నది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పరోక్షంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై తీవ్ర ఆరోపణలు గుప్పించడంతో ఆయన అనుచరులు అడ్డుకోవడంతో తీవ్ర తోపులాటకుదారి తీసిన విషయం తెలిసిందే. ఈ విషయమై ఇటు పురుమల్ల శ్రీనివాస్ తనపై పొన్నం అనుచరులు దాడి చేశారంటూ పీసీసీ, ఏఐసీసీకి ఫిర్యాదు చేయగా.. తాజాగా పొన్నం అనుచరులు గురువారం పెద్ద ఎత్తున గాంధీభవన్ కు చేరుకొని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పురుమల్లపై వేటు వేయాల్సిందేనంటూ పట్టుబట్టారు. కాగా.. అసలు దాడి ఎవరిపై ఎవరు చేశారంటూ ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ కాంగ్రెస్ నేతల నుంచి సమాచారం రాబట్టే ప్రయత్నం చేశారని తెలుస్తోంది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్ కు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న రాష్ట్ర పార్టీ ఇన్ చార్జి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ దీనిపై ఇచ్చే నివేదిక ఆధారంగానే పీసీసీ చర్యలు ఉంటాయని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

### రాజధానికి నేతల పయనం..

గొడవ అనంతరం అసెంబ్లీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ హైదరాబాద్ వెళ్ళి తనపై దాడి జరిగిందనే విషయమై ముఖ్య నేతలు, మంత్రులకు ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించారు. అందుబాటులో ఉన్న వారిని కలిసి .. లేని వారికి నోట్ ద్వారా సమాచారం అందించి తనకు న్యాయం చేయాలని కోరారు. మంత్రి పొన్నం అనుచరులు తనపై దాడి చేశారంటూ.. వారిపై చర్యలు తీసుకోవాలని పురుమల్ల కోరారు.

### పొన్నం వర్గీయుల ఫిర్యాదు..

సమావేశంలో వివాదం సృష్టించి తిరిగి తనపైనే దాడి జరిగిందంటూ పురుమల్ల పీసీసీ నాయకత్వానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వాస్తవ పరిస్థితులను వివరించేందుకు కరీంనగర్ నేతలు గురువారం రాజధానికి చేరుకున్నారు. పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నేతలు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ  ను కలిసి ఫిర్యాదు చేశారు. పురుమల్ల శ్రీనివాస్ కారణంగానే సమావేశం రసాభాసగా మారిందని.. అకారణంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి బహిష్కరించాలంటూ కోరారు. పార్లమెంట్ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావు కూడా పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి బహిష్కరించాలని.. తగిన చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలందరినీ కోరారు. అలాగే కరీంనగర్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, బీసీ సెల్ చైర్మన్ అంజనేయులు గౌడ్, అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తదితరులు కూడా పురుమల్ల శ్రీనివాస్ చర్యలు తీసుకోవాలని పీసీసీ నాయకత్వాన్ని కోరారు. ఈ మేరకు పీసీసీ చీఫ్ ను వరుసబెట్టి కలిసి ఫిర్యాదులు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

### అసలేం జరిగింది..?

ఇరువర్గాలు కూడా దాడి తమపై జరిగిందంటే తమపై జరిగిందంటూ ఫిర్యాదులు చేసుకుంటున్న క్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ కార్యదర్శి, జగిత్యాల పార్టీ పరిశీలకులు వైద్యుల అంజన్ కుమార్ ను అసలేం జరిగిందని ఆరా తీశారు. ఎందుకు కరీంనగర్ లో పార్టీలో గొడవలు జరుగుతున్న దానిపై వివరాలు సేకరించారు. ఇప్పటికే రెండుసార్లు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని..ఇంకా గొడవలు సద్దుమణగకపోవడం సరైంది కాదంటూ పీసీసీ చీఫ్ అభిప్రాయపడ్డారు.

### పెరుమాళ్ నివేదిక కీలకం..

**ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ ఈ వ్యవహారంపై పీసీసీ చీఫ్ కు ఇవ్వనున్న నివేదిక కీలకం కానున్నదని తెలుస్తోంది. సమావేశానికి ప్రత్యక్ష సాక్షిగా ఉన్నందున ఏఐసీసీ కార్యదర్శి సూచన మేరకే పీసీసీ చీఫ్ నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. కరీంనగర్ వివాదం ముగిసిన మరునాడే సిరిసిల్లలోనూ పార్టీ నేతల మధ్య  గొడవకు దారి తీసిన అంశాన్ని పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ క్రమంలో భవిష్యత్ లో ఇటువంటివి తలెత్తకుండా ఉండాలంటే కఠిన నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనకు వచ్చిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.**

### వివరణ ఇచ్చిన అంజన్

పురుమల్ల డీసీసీ సమావేశంలో అంజన్ కుమార్ కు అన్యాయం జరిగిందనే కోణంలోనే మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే అంజన్ కుమార్ మాత్రం పీసీసీ చీఫ్ కు పూర్తి వివరణ ఇచ్చారని తెలుస్తోంది. తన పేరును ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ కార్పొరేషన్ చైర్మన్ పోస్టుకు ప్రతిపాదిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. అదే సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం తాను పురుమల్ల శ్రీనివాస్ ను అడగలేదని.. శ్రీనివాస్ కూడా తనకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు కూడా విషయం తెలియదని.. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా నేరుగా లెటర్లు పంపినా పోస్టులు ఇవ్వడం లేదని పొన్నం ప్రభాకర్ పై నిందలు వేయడం సరికాదని అంజన్ కుమార్ పీసీసీ చీఫ్ కు వివరణ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంపై తామందరం కూడా సంతృప్తికరంగానే ఉన్నామని.. ఆయన బాటలోనే కొనసాగుతామని అంజన్ కుమార్ తేల్చిచెప్పారు.

## పార్కులో యోగా కోసం షెడ్డు

### ఎమ్మెల్యేను కోరిన సొసైటీ ప్రతినిధులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** పార్కులో యోగా కోసం తాత్కాలిక షెడ్డు నిర్మాణం కోసం అనుమతులు ఇప్పించాలంటూ 12వ డివిజన్ భగత్ నగర్ శాంతినగర్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సొసైటీ ప్రతినిధులు గురువారం కరీంనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను కోరారు. ఈ మేరకు క్యాంప్ ఆఫీసులో ఒక వినతి పత్రాన్ని సమర్పించా రు. 12వ డివిజన్ పార్కులో  తమకు షెడ్డు నిర్మాణానికి  అనుమతులు ఇప్పించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే గంగుల.. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ మేరకు కమిషనర్ హామీ కూడా ఇచ్చారు. నగర టిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, 12వ డివిజన్ మాజీ కార్పొరేట ర్ తోట రాములు, భగత్ నగర్ శాంతినగర్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోట కోటేశ్వర్ పటేల్, ఉపాధ్యక్షులు రామానా యుడు, ప్రధాన కార్యదర్శి గూడ అశోక్ రెడ్డి, కోశాధికారి నల్లంగుల వీరయ్య,  ముఖ్య సలహాదారు రామ్ నారాయణ, డివిజన్ వాసులు దీపక్ బాబు, హనుమాండ్ల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆన్‌వీల్స్‌తో ప్రజలకు మరింత చేరువ

- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు
- ప్రజా సేవకే పునరంకితం
- నుస్తులాపూర్‌లో ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ కవ్వంపల్లి




**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** ప్రజాజీవితంలో కొనసాగుతున్నంత వరకూ ప్రజలకు సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటించారు. ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఆయన వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా ఫూల్ గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణనిచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి అక్కడే సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యమని పేర్కొన్నారు. వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90శాతం మేరకు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. అధికారుల బృందంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక, మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్,పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ కార్తీక్, ఏవోలు సురేందర్ తదితరులు ఉన్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్ పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పురుమల్లను సస్పెండ్ చేయాలి

**కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ లెజెండ్ పొన్నం ప్రభాకర్ పై అవాకులు చెవాకులు పేలుతున్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాసును కాంగ్రెస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, సభ్యులు పార్టీ అధిష్టానాన్ని కోరారు. గురువారం కరీంనగర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పారాచుట్ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలోకి ప్రవేశించిన పురుమళ్ళ శ్రీనివాస్ పార్లమెంటరీ ఎలక్షన్లో కరీంనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వేయించారో లెక్క తేల్చాలని అలాగే ఎమ్మెల్సీ ఓట్లలో కూడా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పట్టభద్రుల ఓట్లు ఎన్ని వేయించారో లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు. ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ నియోజకవర్గంలో మీరు ఓట్లు వేయించడంలో విఫలమైంది నిజం కాదా అలాగే మంత్రి నియోజకవర్గంలో ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి లీడ్ వచ్చింది నిజం కాదా అని వారు ప్రశ్నించారు. అలాగే పురుమళ్ళ శ్రీనివాస్ కు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే వారం పది రోజుల వరకు ప్రచారానికి రాక కరీంనగర్ లో ఉన్న 60 డివిజన్లలో 10 డివిజన్లు కూడా ప్రచారం చేయక టిఆర్ఎస్ అభ్యర్థులకు లొంగిపోయాడని విమర్శించారు. ఈ సమావేశంలో సభ్యులు మడుపు మోహన్ ముక్క భాస్కర్ బొమ్మరాతి సాయికృష్ణ ముద్దసాని క్రాంతి రేగొండ సందీప్ మార్కరాజు నాగుల సతీష్ ఈ లక్ష్మణ్ రాజు ఏ విద్యాసాగర్ మంగి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించిన

## ప్రాంతీయ క్రీడా పాఠశాల



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** గవర్నమెంట్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ విద్యార్థులు 100శాతం ఫలితాలను సాధించారు. వీరిలో 8 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. 15 మంది విద్యార్థులు 450 మార్కులు పైగా సాధించినారు మరియు విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత అయి 100 శాతం ఫలితాలు సాధించారు. 553 మార్కులలో గుగులోతు విశ్వంత్ ప్రథమ స్థానం 548 మార్కులలో అడవి దీపక్ ద్వితీయ స్థానం 521 మార్కులతో కట్ల సాయి వర్షిని తృతీయ స్థానం సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన తమ విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, హెచ్ఎం కోత్వాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు, కోచ్‌లు అభినందించారు.







## సిపిఐ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ లో, హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద జెండా ఎగురవేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయ్యడ కొమురయ్య, ఎగ్గోజు సుదర్శన్ చారి, గూడ పద్మ, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పోదిల కుమారస్వామి, కాల్వల ఎల్లయ్య, వంగోజు భాస్కరాచారి, పొదిల కనకస్వామి, ఎండి అక్బర్, గడిపె మల్లేశం పాల్గొన్నారు.

## కులగణనతో సమచిత న్యాయం

**పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ రమేష్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కేంద్ర ప్రభుత్వం కులగణనకు త్వరలో చేపట్టబోతున్నామని ప్రకటించడం హర్షనీయమని కులగనలతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం అన్నారు. కరీంనగర్లో వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకొన్న నిర్ణయం పట్ల సర్వత్ర తెలంగాణ పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. స్వాతంత్రం అనంతరం ఇప్పటివరకు కుల గణన సర్వే జరగలేదని, అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా కులగనన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.



## మహిళా కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** నగరంలోని 35వ డివిజన్ శ్రీనగర్ కాలనీలో మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక మాజీ కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి మరియు మహిళా సమాఖ్య సభ్యుల కోరిక మేరకు సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి ఈరోజు పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, సరిల్ల ప్రసాద్, పిట్టల శ్రీనివాస్, డిఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈ సతీష్, మహిళా సమైఖ్య సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఆర్పి విజయ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హక్కులు కాలరాస్తే బిజెపికి గుణపాఠం

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కార్మికులు తమ హక్కులను పోరాడి సాధించుకున్నారని వారి హక్కులను బిజెపి హరిస్తే కార్మిక లోకం చూస్తూ ఊరుకోదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 139వ మేడే దినోత్సవం సందర్భంగా గురువారం కరీంనగర్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రైల్వే హమాలీ సంఘం కార్మికులు ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ పతాకాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం రైల్వే గేట్ నుండి సుభాష్ నగర్, మంచిర్యాల చౌరస్తా, గాంధీ రోడ్,రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్,కూరగాయల మార్కెట్,కమాన్ చౌరస్తా నుండి బద్దం ఎల్లారెడ్డి భవన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్మికులతో కలిసి బైక్ ర్యాలీలో చాడ వెంకటరెడ్డి బైక్ నడుపుతూ కార్మికులను ఉత్సాహపరిచారు. కూరగాయల మార్కెట్ వద్ద గల ఉల్లి గడ్డల హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటుచేసిన పతాకాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేశారు. సిమెంట్ గోదాం, ఫర్టిలైజర్ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మేడే బహిరంగ సభకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షత వహించారు. మే 20వ తారీఖున జాతీయ సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం ఐక్యతతో అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మే డే కార్యక్రమాలలో ఏఐటీయూసీ అనుబంధ రైల్వే హమాలీ సంఘం అధ్యక్షులు కాసెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి ప్రభాకర్, రవీందర్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెల్దండి దామోదర్, ఉల్లిగడ్డల హమాలీ సంఘం అధ్యక్షులు నర్సింహులు, కొమురయ్య, సిమెంట్ గోదాం ఫర్టిలైజర్ హమాలీ సంఘం అధ్యక్షులు జంగా తిరుపతి, నన్నవేన కొమురయ్య, కదారి బీరయ్య, మామిడిపెల్లి శంకర్, ఆకుల లచ్చన్న, ప్రకాశం గంజ్ ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, కాల్వ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా కులగణనపై హర్షం

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కులగణన చేపట్టాలని ప్రధాని మోదీ, కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ గురువారం రోజున తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగనన చేపట్టడం సాహసోపేత, చారిత్రక నిర్ణయమన్నారు. 48 ఏళ్లు దేశంలో అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ జనాభా లెక్కల్లో ఎప్పుడు కులగణనను చేపట్టలేదు కానీ నేడు దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని మొసలి కన్నీరు కారుస్తూ పనికిమాలిన రాజకీయ డ్రామాలు చేసిందని ఘాటుగా విమర్శించారు. దేశ ప్రజానీకానికి ప్రయోజనము కలిగించే ఏ విషయం, అంశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు పరిష్కారాలు చూపెట్టకుండా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనవసర రాద్ధాంతాలు చేస్తూ, చిల్లర రాజకీయాలకు అలవాటు పడిందన్నారు. కొన్నాళ్లుగా కుల గణనపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయ డ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టే విధంగా దేశవ్యాప్త జనాభా లెక్కల తో పాటు కులగనన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ , మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు ఓబిసి మో ర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టిబాబు , నగర జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి , మామిడి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు తప్పక పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణ అనుమతులకు సంబంధించిన 'జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ' కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆసుపత్రి నుండి వెలుపడే బయో కెమికల్, ప్లాస్టిక్ వ్యర్థాల పట్ల నిబంధనలను పాటించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఆస్తి పన్ను, నీటి పన్ను నిర్దిష్ట సమయంలో చెల్లించాలని పేర్కొన్నారు. నివాసయోగ్యంగా ఉన్న గృహాల్లో ఆస్పత్రులు నిర్వహిస్తున్నట్లయితే వాటిని తప్పనిసరిగా వెంటనే వాణిజ్య పరిధిలోకి మార్చుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ నుంచి తప్పనిసరిగా ఎన్ఓసి పొంది ఉండాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ ఆస్పత్రికి పార్కింగ్ సౌకర్యం విధిగా ఉండాలని అన్నారు. అత్యవసరంగా పార్కింగ్ చేయాల్సి వచ్చే వాహనాలకు సెక్యూరిటీని నియమించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు ఎనమల్ల నరేష్, హెచ్.ఇ.ఓ బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తకు పరామర్శ



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోదావరిఖని పట్టణానికి చెందిన వేల్పుల ఓదెలును గురువారం రెన్ హాస్పిటల్ లో మాజీ ఎం.పీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ వైస్ చైర్మన్ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ గారు పరామర్శించారు. ఓదేలుకు ధైర్యం చెప్పిన వినోద్ కుమార్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన బీ ఆర్ ఎస్ భారీ బహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓదెలు గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు, శేఖర్, పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హక్కుల సాధనకై, అణచివేత, నిర్బంధం, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, అసమానతలు లేని నవ సమాజంకై మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కోతిరాంపూర్‌లోని పార్టీ కార్యాలయం ముందు 139 వ మేడే సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ బానిసత్వానికి,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం, ఆర్థిక అసమానతలు రాజ్య స్థాపన కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలన్నారు. పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్మిక అనుకూల చట్టాలను నిలబెట్టుకుంటూనే మరిన్ని సౌకర్యాలు కొరకు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడి కందుల సత్యం, జి. బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి. నరేష్ పటేల్ జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, కాల్వ సురేష్, నరేష్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ జాతీయ కమిటీ సభ్యులు బండారి శేఖర్ కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు.మేడే సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ లో టియుసిసి ఆధ్వర్యంలో పులి జెండాను హాస్పటల్ సీనియర్ కార్మికురాలు స్వరూప ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి శేఖర్ మాట్లాడాడుతూ రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగం భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్టంలో ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్చ ఏజెన్సలను రద్దు చేసి కార్మికులను నేరుగా ప్రభుత్వమే తీసుకొని రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్, ప్రభుత్వ హాస్పటల్ లో ఏజెన్సలను రాదు చేసి ప్రభుత్వమే కార్మికులను రిక్రుట్ మెంట్ చేసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పటల్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్ , టి . కళావతి కార్మికులు రాజు, శంకరవ్వ, శ్రవణ్, రాకేష్, మౌనిక, శారదా, రాజయ్య మరో 80 మంది కార్మికులు పాల్గొన్నారు.



## చికాగో అమరవీరుల చిందించిన రక్తమే ఎర్రజెండా


**సుంకరి సంపత్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు**

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** చికాగో అమరవీరులు 8 గంటల పని విధానం సాధించడం చిందించిన రక్తార్పణమే ఈరోజు మనము ఎగరవేసిన ఎర్ర జెండా అని సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు సుంకరి సంపత్ అన్నారు. 139 వ మేడే పురస్కరించుకొని గురువారం మానకొండూరు మండల కేంద్రం, శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, కొండపలకల దేవంపల్లి ,తదితర గ్రామాలలో ఎర్రజెండాలను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ కార్మికులందరినీ సంఘటితం చేసి ప్రపంచవ్యాప్తంగా కార్మిక చట్టాలని, 8 గంటల పని దినాన్ని, చికాకు అమరవీరుల పోరాటం సాధించిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను నేటి పాలకులు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థల బొజ్జలు నింపుతా ఉంది. కార్మికులకు చట్టపరంగా అందవలసిన కనీస వేతనం, పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యము, ప్రమాద బీమా సౌకర్యం లాంటి మౌలికమైనటువంటి అనేక సంక్షేమ పథకాల ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా శ్రమ దోపిడీ గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శాతరాజు భద్రయ్య మానకొండూరు మండలం హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కుర్ర వెంకటస్వామి, శ్రీనివాస్ నగర్ గ్రామ అధ్యక్షులు సంజీవ్ జగ్గయ్య పల్లి గ్రామ అధ్యక్షులు కనుకయ్య కొండపలకల రామా కార్యదర్శులు శ్రీరాముల నారాయణ, మిర్యాల రవి శంకర్ రజ్వీరు,శంకర్, మల్లయ్య,రవీందర్ మరియు హమాలీ కార్మిక నాయకులు రైస్ మిల్ ఆపరేటర్స్ భవన నిర్మాణ కార్మికులు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## డంపు యార్డ్ వెంటనే తొలగించండి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్‌లోని ఆటోనగర్ లో గత 20 సంవత్సరాల నుండి డంపు యాడ్ కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డులు పెరిగిన కొద్దీ డంపు యాడ్ గుట్టల మాదిరిగా పెరిగిపోయి తొమ్మిదో వార్డులో నివసిస్తున్న అల్కాపురి కాలనీవాసులకు శాపంగా మారిందని అధికారులు వెంటనే డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డంప్ యార్డ్ బాధితుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం తెలిపారు. డంపు యాడ్ వల్ల తమ పిల్లలకు పెద్దలకు శ్వాస కోస వ్యాధులతో తీవ్ర అనారోగ్యం పాలై మరణిస్తున్నామని ఎన్నిసార్లు ప్రభుత్వానికి అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని సాయంత్రం కాగానే డంప్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన ఇంటిలోకి పొగ దుర్వాసన చేరడంతో శ్వాసకోశ వ్యాధులతో అనారోగ్యం కు గురవుతున్నామని తక్షణమే దంపియాడును ఇక్కడి నుండి తరలించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లింగాల మధుసూదన్ రెడ్డి, సాధవరెడ్డి, వీరారెడ్డి కాలనీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## భక్తి ప్రధాన సాధనం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భగవంతుణ్ని చేరుకోవడానికి భక్తి ప్రధాన సాధనమని శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆలయ అష్టమ వార్షికోత్సవాల లో భాగంగా నాలుగవ రోజైనా గురువారం ఆలయ ప్రాంగణంలోని శ్రీ సుందరేశ్వరా లయంలోని సుందరేశ్వరుడికి ఫలపంచామృ తాభిషేశం, రుద్రాభిసేకం. విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు భక్తిలో తన్మయత చాలా ముఖ్యమన్నారు. భగవంతుడిన్ని ధ్యానించిన, పూజించిన, ద్వేషించిన వాటి సాయంతో తన్మయతను సాధిస్తేనే ఫలితం ఉంటుందన్నారు. భక్తితో వేసే ప్రతి అడుగులోనూ మన వెనుక ఆ భగవంతుడి రక్షణ ఉంటుందనే విశ్వాసంతో ముందుకు సాగిపోవడమే మనిషి కర్తవ్యమన్నారు. ఈ పూజల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ వంగళ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యు లు నీరుమల్ల తిరుపతి, డాక్టర్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి, శైలజ పాల్గొన్నారు.

## జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఆంజనేయస్వామి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మరియు ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ఇంచార్జి గా బట్టారి ఆంజనేయ స్వామి నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, కోశాధికారి చంద్రన్న ప్రసాద్, ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని ఐక్యం చేస్తూ వారి డిమాండ్ సాధనకై పోరాటం చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కమిటీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఉద్యమకారుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు.

క్యాష్‌లెస్ / రీయింబర్స్‌మెంట్
సింగరేణి, TG Govt, NPDCL, BSNL, Excise
ఉద్యోగులు & డిపెండెంట్ సభ్యులకు అన్ని రకాల ఇన్సూరెన్స్
నగదు రహిత వైద్య సేవలు
SCCL
BSNL
FORTUNE MEDCARE HOSPITAL Ray of HOPE
Helpline : 9985 104 108
అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ హోల్డర్లకి OP ఉచితంగా చూడబడును